తెలంగాణ ప్రజలకు అవమానం

● మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు ● తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్ : తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మంచిర్యాలటౌన్, డిసెంబర్ 10 : తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని మార్చి, యావత్ తెలంగాణ ప్రజానీకాన్నంతా కాంగ్రెస్ పార్టీ అవమానించిందని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు మంచిర్యాలలోని హమాలీవాడలో మంగళవారం తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పూలమాలలతో అలంకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం సోమవారం ఆవిష్కరించిన తెలంగాణ తల్లి విగ్రహం కాంగ్రెస్ తల్లి విగ్రహంలాగానే ఉందని విమర్శించారు. తెలంగాణ మహిళలకు ఎంతగానో ఇష్టమైన బతుకమ్మను చేతిలో నుంచి తీసేశారని, ఒక చెతిని హస్తం గుర్తు పోలిన విధంగా ఉంచారని, కిరీటం, సిరి సంపదలు కనబడకుండా పేదరాలిగా తీర్చిదిద్దారని ఆరోపించారు. కేసీఆర్ చేపట్టిన ఆమరణ దీక్ష వల్లే కేంద్రం ప్రత్యేక తెలంగాణ నిర్ణయం తీసుకున్నదని గుర్తుచేశారు. అది జగమెరిగిన సత్యమని, కానీ, సీఎం రేవంత్, నాయకులు ఈ విషయాన్ని కనీసం గుర్తుకు కూడా చేసుకోలేదని విమర్శించారు. అలాగే అసెంబ్లీ సమావేశాల్లో వారికి వారే గొప్పలు చెప్పుకున్నారని, ప్రజలకు అసలు విషయం తెలుసన్న నిజం మరిచి ఉంటారని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఎమర్జెన్సీ నడుస్తున్నదని, రాబోవు రోజుల్లో ఈ ప్రభుత్వానికీ అదే గతి పడుతుందని పేర్కొన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ పెంట రాజయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు పల్లె భూమేశ్, సాగి వెంకటేశ్వరరావు, నాయకులు గోగుల రవీందర్‌రెడ్డి, బేర సత్యనారాయణ, అంకం నరేశ్, శ్రీరాముల సుజాత, మల్లేశ్, తాజుద్దీన్, హఫీజా బేగం, తోట తిరుపతి, అక్కూరి సుబ్బయ్య, పానగంటి సత్తయ్య, శ్రీపతి వాసు, జూపాక సుధీర్, మంతెన గట్టయ్య, కర్రు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

జన్నారం, డిసెంబర్ 10 : జన్నారం మండల కేంద్రంలోని పొనకల్ చౌరస్తాలో గల తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ పట్టణాధ్యక్షుడు బాలసాని శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు పాలాభిషేకం చేశారు. ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం కాంగ్రెస్ పార్టీ చేతిగుర్తును తెలుపుతున్నదని ఆరోపించారు. నాయకులు మున్వర్‌అలీఖాన్, సిటిమల భరత్‌కుమార్, ఫజల్‌ఖాన్, సులువ జనార్దన్, జాడి గంగాధర్, జే మల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి, నర్సాగౌడ్, నరేశ్‌గౌడ్, నర్సింహులు, కడార్ల నర్సయ్య, లెక్కల మల్లయ్య, జంగ సంతోష్, యూసుఫ్, ఆడెపు లక్ష్మీనారాయణ, రాగుల శంకర్, బూతం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నూర్, డిసెంబర్ 10 : తెలంగాణ తల్లి విగ్రహం రూపాన్ని మార్చడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు చెన్నూర్ పట్టణంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాజసం ఉట్టిపడే తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని మార్చిన ప్రభుత్వం.. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను కాలరాసేలా అతిపెద్ద అపచారం చేసిందన్నారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ తల్లి వద్దురా.. తెలంగాణ తల్లి ముద్దురా.. అంటూ నినాదాలు చేశారు. మాజీ ఎంపీపీ మంత్రి బాపు, మాజీ జడ్పీటీసీ మోతె తిరుపతి, మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజుద్దీన్, కౌన్సిలర్ రేవెల్లి మహేశ్, మాజీ సర్పంచ్ సాధనబోయిన కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు మేడ సురేశ్‌రెడ్డి, అరీఫ్, జడల మల్లేశ్, భారతి, అయిత సురేశ్‌రెడ్డి, నెన్నల భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

బెజ్జూర్, డిసెంబర్ 10 : మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బూస సారయ్య, కొండా రాంప్రసాద్, మొహ్మద్ ఖాజా మోహినుద్దీన్, దుర్గం తిరుపతి, కొండయ్య, దుర్గయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి, డిసెంబర్ 10 : బెల్లంపల్లి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఉద్యమ చరిత్ర ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ తల్లి విగ్రహంగా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ సుదర్శన్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు సత్యనారాయణ, యూత్ అధ్యక్షుడు సబ్బని అరుణ్, నాయకులు ఆసాది మధు, వాజిద్, సుభాష్ రావు, రాములు, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన, డిసెంబర్ 10 : గోలేటిలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం, పంచామృతాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోటు శ్రీధర్‌రెడ్డి, మాజీ ఎంఎసీ ఛైర్మన్ పర్లపల్లి వనజ, మాజీ సర్పంచ్‌లు సుమలత, లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ కడతల మల్లయ్య, పార్టీ గ్రామ ఇన్‌చార్జి పంబాల శ్రీనివాస్, నాయకులు వెంకటేశ్, నరేందర్, పర్వతి అశోక్, అసీఫ్, అక్కేవార్ దయాకర్, చాపిడి గణేశ్, సత్యనారాయణ, కృష్ణ, శంకరమ్మ, వినోద్, కృష్ణస్వామి, రాజేశ్వర్, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, డిసెంబర్ 10 : జిల్లా కేంద్రంలోని పాత తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేసి, పూలమాలు వేసి నివాళులర్పించారు. సింగిల్ విండో ఛైర్మన్ అలీబిన్ హైమద్, మాజీ జడ్పీటీసీ అజయ్ కుమార్, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ చిలువరి వెంకటేశ్వర్లు, నాయకులు గంధం శ్రీనివాస్, భీమేశ్, రవి, సాజిద్, అస్సర్, హైమద్, నిసార్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్, డిసెంబర్ 10 : మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కోకన్వీనర్, సమన్వయకర్త కొండ రాంప్రసాద్, పెంచికల్‌పేట్ మండలాధ్యక్షుడు బిట్టి శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షుడు బండి మహేశ్, యూత్ ఉపాధ్యక్షుడు వసాల రాజవర్ధన్, మండల నాయకులు సంపుటం గోపాల్, తైదల రవికుమార్, కెమెరా మొండి, పొట్టి గంగన్న, తిరుపతి, విజయ్, తొగయ్య, రాజన్న, కిష్టయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన : గోలేటిలో..

రామకృష్ణాపూర్‌లో..

జన్నారం మండల కేంద్రంలో ..



పెంచికల్‌పేట్ మండల కేంద్రంలో..

కరాటే పోటీల్లో ప్రతిభ

సీసీసీ నస్పూర్, డిసెంబర్ 10 : రాష్ట్ర స్థాయి కరాటే (కటాస్, స్పారింగ్ విభాగం) పోటీల్లో నస్పూర్‌కు చెందిన విద్యార్థులు ప్రతిభ చూపి, బహుమతులు సాధించినట్లు సీనియర్ కరాటే మాస్టర్ రంగ రమేశ్, గ్రాండ్‌మాస్టర్ సదానందం తెలిపారు. లక్షెట్టిపేటలో ఈనెల 8న నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో సుఫియాన్, గణేశ్, స్వాజిత్ (ప్రథమ), స్నుష, ఆయేషా, సాత్విక్, యష్‌శ్రీ, ఓ రిత్విక్, ఎం రిత్విక్ (ద్వితీయ), మహదేవ్, వర్షిత, షాన్, అక్షయ, పునర్‌నవ్య, కన్నయ్య (తృతీయ) గెలుపొందారని వివరించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

నస్పూర్, డిసెంబర్ 10 : రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు మంచిర్యాల మోడల్ స్కూల్ విద్యార్థినులు అశ్విత, శృతిలయ, లావణ్య, దీపిక ఎంపికైటన్లు ప్రిన్సిపాల్ బుచ్చన్న తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా సూర్యపేటలో 10 నుంచి 12 వరకు నిర్వహిస్తున్న పోటీల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. వారిని ఎస్‌జీఎఫ్ సెక్రటరీ బాబురావు, పీడీలు సుదీప్, మణికుమార్, నాగవర్మ, సుమలత, ఉపాధ్యాయులు అభినందించారు.

ఎస్టీపీపీ రెండో యూనిట్ షెట్‌డౌన్

జైపూర్, డిసెంబర్ 10 : జైపూర్ మండలంలోని సింగరేణి విద్యుత్ కేంద్రంలో 600 మెగావాట్ల సామర్థ్యం గల రెండో యూనిట్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంతో మంగళవారం విద్యుత్ ఉత్పత్తి పనులు నిలిపి వేసి మరమ్మతులు చేస్తున్నారు. మొదటి యూనిట్‌లో ఉత్పత్తి యథావిధిగా కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.

కుటుంబం ఆత్మహత్యాయత్నం

తాండూర్, డిసెంబర్ 10 : ఆర్థిక ఇబ్బందులతో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన తాండూర్ మండలం కాసిపేట గ్రామంలో మంగళవారం ఉదయం తెల్లవారుజామున చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం.. సముద్రాల మొండయ్య(60), భార్య సముద్రాల శ్రీదేవి(50), కూతురు చైతన్య(చిట్టి)(30), కొడుకు శివప్రసాద్(26) అందరూ ఒకే చోట శీతలపానీయంలో గడ్డి మందు కలుపుకొని తాగినట్లు సమాచారం. ఇంట్లో అరుపులు రావడంతో స్థానికులు వారి ఇంటి వద్దకు చేరుకున్నారు. అప్పటికే వారు అచేతనంగా ప్రాణాపాయ స్థితిలో ఉండడం గమనించి, 108 అంబులెన్స్‌లో బెల్లంపల్లి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో మంచిర్యాలకు, ఆ తర్వాత వరంగల్ ఎంజీఎం దవాఖానకు తీసుకెళ్లారు. గతంలో శివప్రసాద్ పలువురి వద్ద అప్పు చేసి, ఆన్‌లైన్ షేర్ మార్కెట్లో పెట్టుబడి పెట్టగా నష్టం వాటిల్లింది. అప్పు ఇచ్చినవారు ఒత్తిడి చేయడంతో మందుతాగినట్లు తెలుస్తున్నది. తాండూర్ ఎస్ఐ కిరణ్‌కుమార్‌ను వివరణ కోరగా, ఎలాంటి ఫిర్యాదూ అందలేదని తెలిపారు. కాగా, శివప్రసాద్ పరిస్థితి విషమంగా ఉందని, ముగ్గురి ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

ఒకరికి ఏడాది జైలు

తాండూర్, డిసెంబర్ 10 : గృహ హింస కేసులో కాగజ్‌నగర్ మండలానికి చెందిన చిలుక తిరుపతికి ఏడాది జైలు శిక్షతోపాటు, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ బెల్లంపల్లి జూనియర్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముఖేశ్ మంగళవారం తీర్పునిచ్చినట్లు తాండూర్ ఎస్ఐ కిరణ్‌కుమార్ మంగళవారం తెలిపారు. తిరుపతి, తాండూర్ మండలం ఐబీకి చెందిన చిలుక జ్యోతితో 2009లో వివాహం జరిగింది. కొన్నేళ్ల తరువాత అదనపు కట్నం కోసం భర్త, అత్తమ్మ వీరమ్మ, ఆడపడుచులు వజ్రమ్మ, భాగ్యలక్ష్మి వేధిస్తున్నారని 2016, జనవరి 8న తాండూర్ పోలీస్ స్టేషన్‌లో జ్యోతి ఫిర్యాదు చేసింది. మంగళవారం కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా, బెల్లంపల్లి జూనియర్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముఖేశ్ విచారించి, తీర్పునిచ్చారని ఎస్ఐ తెలిపారు.

ఒకరి అరెస్ట్, రిమాండ్

కాసిపేట, డిసెంబర్ 10 : కాసిపేట మండలం గట్రావ్‌పల్లి సాలేగూడలో చోరీకి కేసులో మడావి జంగును మంగళవారం అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. 8వ తేదీన సిడాం పాండు ఇంట్లో మడావి జంగు తాళం పగలగొట్టి చోరీకి పాల్పడ్డాడు. బీరువాలోని 6.5 తులాల బంగారు ఆభరణాలు, 35 గ్రాముల వెండి కడియాలు దొంగిలించాడు. వాటిని విక్రయించేందుకు మంగళవారం ఉదయం మంచిర్యాలకు బయల్దేరే క్రమంలో దేవాపూర్‌లోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద బస్సు కోసం వెచి చూస్తున్నాడు. పోలీసులు అతని ప్రవర్తన అనుమానస్పందంగా కనిపించడంతో విచారించారు. దీంతో చేసిన దొంగతనాన్ని ఒప్పుకున్నాడని, జంగును అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

అవు మాంసం పట్టివేత!

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 10 : పాత మంచిర్యాల మున్సిపల్ వాటర్ ట్యాంక్ సమీపంలో మంగళవారం ఓ ఆటోలో అక్రమంగా తరలిస్తున్న అవు మాంసాన్ని పలువురు హిందూ సంఘాల నాయకులు పట్టుకున్నారు. అనంతరం స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. పట్టణ సీఐ ప్రమోదరావు తన సిబ్బందితో చేరుకొని, డ్రైవర్ సాదుల్లా బాబాను విచారించారు. జగిత్యాల నుంచి మంచిర్యాలలోని సలీం హోటల్‌కు మాంసాన్ని తరలిస్తున్నట్లు ఒప్పుకున్నాడు. అనంతరం ఆటోను స్టేషన్‌కు తరలించి, మాంసాన్ని వెటర్నరీ వైద్యుడితో పంచనామా నిర్వహించారు. అది అవు మాంసమా.. ఇంకా ఏదైనా వేరే జంతువు మాంసమా అని తేల్చేందుకు హైదరాబాద్ ల్యాబ్‌కు పంపినట్లు సీఐ తెలిపారు. డ్రైవర్‌తోపాటు, హోటల్ నిర్వాహకుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

కన్నెపల్లి, డిసెంబర్ 10 : కన్నెపల్లి మండలం జజ్జరవెల్లి గ్రామానికి చెందిన కుట్రంగి పున్నం (31) మంగళవారం చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు కన్నెపల్లి ఎస్ఐ గంగారాం తెలిపారు. పున్నం పుట్టుకతోనే అంధుడు. దీనికి తోడు ఫిట్స్‌తో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో మద్యానికి బానిసై, తరుచూ తల్లిదండ్రులను వేధిస్తుండేవాడు. మంగళవారం తల్లిదండ్రులను డబ్బు అడుగగా, వారు లేవని చెప్పడంతో వారిని కొట్టి ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. ఆత్మహత్య చేసుకున్నాడు. తండ్రి గట్టయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

101 మందికి కు.ని. శస్త్రచికిత్స

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 10 : మంచిర్యాల జిల్లాలో కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తయినట్లు డీఎంహెచ్‌వో హరీశ్ రాజ్ అన్నారు. మంగళవారం అయన మాట్లాడుతూ.. జిల్లాలో నిర్వహించిన పక్షోత్సవాల్లో భాగంగా 101 మందికి (మంచిర్యాల 33, బెల్లంపల్లి 38, చెన్నూర్ 30 మంది) మగవారికి కు.ని. శస్రచికిత్స చేసినట్లు తెలిపారు. అపరేషన్లు చేసుకున్న వారికి ప్రతి రోజు వైద్య సిబ్బంది వారిని పరిశీలించాలని సూచించారు.

లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

దండేపల్లి, డిసెంబర్ 10 : లక్షెట్టిపేట కోర్టులో ఈనెల 14న జరుగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ ఉదయ్‌కిరణ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందన్నారు. జ్యుడీషియల్ డిపార్ట్‌మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అటవీ శాఖకు భూములు ఇవ్వద్దు

కాసిపేట, డిసెంబర్ 10 : కాసిపేట మండలం మద్దిమాడ ఏజెన్సీ గ్రామంలోని సర్వే నంబర్ 84లో 40 ఎకరాల సాగు భూములను ఎలాంటి పీసా గ్రామ సభలు, అనుమతులు లేకుండా అక్రమంగా అటవీ శాఖకు అప్పజెప్పేందుకు చూస్తున్నారని, వెంటనే నిలిపివేయాలని ఆదివాసీ సంఘాల నాయకులు, ఆదివాసీ గిరిజన గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ భోజన్న, ఎంపీడీవో సత్యనారాయణ సింగ్‌కు వినతిపత్రాలు అందించారు. ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములను సిమెంట్ కంపెనీ కోసం అటవీ శాఖకు అప్పగిస్తే, పేద ఆదివాసులు నష్టపోతారన్నారు. తుడుందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ ఆడె జంగు, నాయకులు పెంద్రం హన్మంతు, మడావి అనంత రావు, కనక గోవర్ధన్, నాయిడి రాజన్న, రాయిసిడాం రాందాస్, మనోజ్ కుమార్, మల్లేశ్, రాజన్న, బాలరాజు, మల్లేశ్, వెంకటేశ్, లక్ష్మణ్, చంద్రయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న ఆదివాసీ సంఘాల నాయకులు

అభ్యంతరాలు తెలియజేయాలి

కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల కలెక్టర్లు వెంకటేశ్ ధోత్రే, కుమార్ దీపక్

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, డిసెంబర్ 10 : జీపీ ఎన్నికల్లో భాగంగా గుర్తించిన పోలింగ్ కేంద్రాల ఏర్పాటులో ఏమైనా అభ్యంతరాలుంటే లిఖితపూర్వకంగా తెలియజేయాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్ రావు, డీపీవో భిక్షపతి గౌడ్‌తో కలిసి ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాలపై అధికారులు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. సాధారణ ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో 335 జీపీలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మొత్తం 2,874 వార్డులున్నాయని, సరిపడా సిబ్బంది వివరాలు సేకరించడం జరిగిందని తెలిపారు. ముసాయిదా పోలింగ్ కేంద్రాల వివరాలను 6న ప్రచురించినట్లు, 12న అన్ని ఎంపీడీవో కార్యాలయాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నట్లు వివరించారు. సంబంధిత అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. అలాగే కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎంను బ్యాంక్ రీజనల్ మేనేజర్ రితేశ్ కుమార్ గుప్తాతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ విజయ్ భాస్కర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజేశ్వర్ జోషి, జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సజీవన్, బ్యాంక్ మేనేజర్ రవికుమార్ పాల్గొన్నారు.

మంచిర్యాలలో..

నస్పూర్, డిసెంబర్ 10 : మంచిర్యాల కలెక్టరేట్‌లో డీపీవో వెంకటేశ్వర్‌రావు, జడ్పీసీఈవో గణపతితో కలిసి ఎన్నికల అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ సమావేశం నిర్వహించారు. జిల్లాలోని 311 జీపీలోల 2,730 పోలింగ్ కేంద్రాల(2,574 పోలింగ్ కేంద్రాలు, 141 తాత్కాలిక, 15 ప్రైవేటు పోలింగ్ కేంద్రాల)ను గుర్తించినట్లు తెలిపారు. ఈ నెల 12లోగా అభ్యంతరాలను స్వీకరించాలని, ఈ నెల 17న తుది కేంద్రాల జాబితా ప్రచురించడం జరుగుతుందన్నారు.

మహిళ లపై దాడి హేయమైన చర్య

హాజీపూర్, డిసెంబర్ 10 : వేతనాలు పెంచాలని కోరుతూ హైదరాబాద్‌లోని కోఠిలో గల డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) కార్యాలయంలో సోమవారం వినతి పత్రం ఇచ్చేందుకు వెళ్లిన ఆశ కార్యకర్తలపై పోలీసులు దాడి చేసి, అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ (బీఆర్టీయూ) జిల్లా కార్యదర్శి అల్లి సునీత పేర్కొన్నారు. మండల కేంద్రంలో పీహెచ్‌సీ ఎదుట మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారిని పోలీసులు అరెస్టు చేసి, స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచికత్తుపై వదిలిపెట్టారు. రాజేశ్వరి, రజిత, రాజేశ్వరి, పద్మ, శ్యామల, మంగ, శాంతి సుధ, కార్యకర్తలు పాల్గొన్నారు.

హాజీపూర్ పోలీస్ స్టేషన్‌లో ఆశ కార్యకర్తలు

సీసీసీ నస్పూర్, డిసెంబర్ 10 : నస్పూర్ పీహెచ్‌సీ వద్ద ఆశ కార్యకర్తలు నల్లబ్యాడ్జీలు ధరించి, నిరసన కార్యక్రమం చేపట్టారు. యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఆరాల వాణి, పీహెచ్‌సీ నాయకులు సాట్ల సంధ్యారాణి, పద్మ మాట్లాడుతూ.. ఎన్ని నిర్బంధాలు పెట్టినా, అరెస్టులు చేసినా ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు.

దండేపల్లి, డిసెంబర్ 10 : సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు దండేపల్లి నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఆశ కార్యకర్తలను దండేపల్లి పోలీసులు అరెస్టు చేశారు. అక్రమ అరెస్టులను సీఐటీయూ ఖండిస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా అరెస్టులు చేయడం తగదని మండిపడ్డారు.

నస్పూర్ పీహెచ్‌సీ వద్ద నిరసన

సేవాసమితి ఆవిర్భావ వేడుకలు



వృత్తి శిక్షణను ప్రారంభిస్తున్న సేవా సమితి అధ్యక్షురాలు మాలతి

శ్రీరాంపూర్, డిసెంబర్ 10 : శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియం సీఈఆర్‌క్లబ్‌లో మంగళవారం సింగరేణి సేవా సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అధ్యక్షురాలు మాలతి కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నూతనంగా టైలరింగ్, బ్యూటీషియన్ శిక్షణను ప్రారంభించారు. ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా, ఉపాధ్యక్షుడు కొట్టె కిషన్‌రావు, డీవైజీఎం అరవిందరావు, సీనియర్ పీవో కాంతారావు, సేవా సమితి కార్యదర్శి కొట్టె జ్యోతి, సహాయ కార్యదర్శి శిరీష, రజిత, మల్లేశ్వరి పాల్గొన్నారు. అలాగే శ్రీరాంపూర్ కాలనీ సేవా భవన్‌లో దివ్యాంగుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. డబ్ల్యూపీఎస్‌జీఏ ఆధ్వర్యంలో దివ్యాంగులకు నిర్వహించిన ఆటల పోటీలను సేవా సమితి అధ్యక్షురాలు ప్రారంభించారు. డబ్ల్యూపీఎస్‌జీఏ కోఆర్డినేటర్ నర్సయ్య, ఇండోర్ కేప్టెన్ తోట సురేశ్ పాల్గొన్నారు.

విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

లక్షెట్టిపేట, డిసెంబర్ 10 : చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంచిర్యాల ఏసీఎంవో మార్త రాజమౌళి పేర్కొన్నారు. పట్టణంలోని బాలికల ఆశ్రమ పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. అనంతరం సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వంద శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా ముందుకుసాగాలని సూచించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బండ జీవరత్నం, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

నాణ్యమైన సరుకులతోనే భోజనం వండాలి..

కెరమెరి, డిసెంబర్ 10 : విద్యార్థులకు నాణ్యమైన సరుకులతోనే భోజనం వడ్డించాలని మండల అభివృద్ధి అధికారి మహ్మద్ అమ్జద్‌పాషా పేర్కొన్నారు. బాబేఝరి పాఠశాలను మంగళవారం సందర్శించారు. గోదాములో సరుకులు, పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన..

కన్నెపల్లి, డిసెంబర్ 10 : భీమిని మండలంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ఎంపీడీవో, కేజీబీవీ పాఠశాలో తహసీల్దార్ మంగళవారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని సూచించారు. విద్యార్థుల భోజన విషయంలో నిర్లక్ష్యం చేయవద్దన్నారు.

బాల్యవివాహాలను నిర్మూలించాలి

వాంకిడి, డిసెంబర్ 10 : బాల్యవివాహాలను నిర్మూలించడంలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్ల పాత్ర కీలకమని జిల్లా బాలల సంరక్షణ విభాగం సోషల్ వర్కర్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయ ఆవరణలో మంగళవారం ఐసీడీఎస్ సీడీపీవో రేబాక అధ్యక్షతన బాల్య వివాహ ముక్త్ భారత్' కార్యక్రమం చేపట్టారు. అంగన్‌వాడీ టీచర్లకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్స్ లత, కుమారి, భారతి, చైల్డ్ హెల్ప్‌లైన్ సూపర్‌వైజర్ దుర్గం పీతాంబర్, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి అక్షరశ్రీ ప్రతిభ

జన్నారం, డిసెంబర్ 10 : మండలంలోని పొనకల్ గ్రామంలోని గాంధీనగర్‌కు చెందని కస్తూరి సంగీత-సతీశ్ దంపతుల కూతురు అక్షరశ్రీ.. తన ప్రతిభతో అందరినీ అలరిస్తున్నది. స్థానిక శ్రీ కృష్ణవేణి పాఠశాలలో చదువుతున్న ఈ చిన్నారి.. 60 తెలుగు సంవత్సరాలను 28 సెకండ్లలో, అలాగే దేశంలో 28 రాష్ట్రాలు, వాటి రాజదానులను 22 సెకండ్లలో చదవడంతో పాటు, భగవద్గీత పారాయణం, ఆంజనేయ దండకం, శ్లోకాలను ఎకదాటిగా చదివి అబ్బురపరుస్తున్